నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- మెట్‌పల్లి మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభం

కోరుట్ల: కులాంతర వివాహం చేసుకున్న జంటకు ప్రోత్సాహక చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 26: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్‌రావు మంజూరు చేసిన రూ. ఐదు లక్షలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్‌జిమ్ పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. అలాగే, ఒడ్డెర కాలనీలో మురుగు కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, కార్యదర్శి నారాయణ, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మారు మురళీధర్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు కుంట శ్రీకాంత్‌గౌడ్, నాయకులు జుంగుల మారుతిగౌడ్, ముత్యాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి చేయూత

జగ్గసాగర్‌లో విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధమైన సార రఘుపతి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించి, రూ. పది వేల నగదు అందజేశారు. ప్రభుత్వం తరపున పరిహారం అందేలా చూడాలని అధికారులకు ఫోన్ చేసి ఆదేశించారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ పుల్ల జగన్‌గౌడ్, వెంకటేశ్ తదితరులున్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులను ఆదేశించారు. పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. గురుకులంలో ఏమైనా సమస్యలున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ మాధవీలతకు సూచించారు.

ఎక్స్‌గ్రేషియా పత్రాలు అందజేత

కోరుట్ల, నవంబర్ 26: నియోజకవర్గానికి చెందిన 8 మంది గల్ఫ్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందగా, ప్రభుత్వం అభయ హస్తం ద్వారా రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పత్రాలను అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు చీటి వెంకట్రావు, హరిచరణ్‌రావు, రాజేశ్, ఫహీం, అమేర్, గంగాధర్ తదితరులున్నారు.

ప్రోత్సాహక చెక్కుల పంపిణీ

కోరుట్ల/కోరుట్ల రూరల్, నవంబర్ 26: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కులాంతర వివాహం చేసుకున్న నాలుగు జంటలకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రోత్సాహక చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. పట్టణ శివారులోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారం అందించాలని సూచించారు. ఇక్కడ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ శంకర్, తదితరులున్నారు. కోరుట్ల మండలం కల్లూరు శివారులోని బ్రహ్మకుమారీస్ ఈశ్వర్య విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డి మంజూరు చేసిన రూ.3 లక్షల నిధుల ప్రొసీడింగ్ పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ట్రస్టు సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, కౌన్సిలర్ బట్టు సునీల్, నాయకులు అంజయ్య, చంద్రం, వినోద్, రాజరెడ్డి, గంగాధర్‌గౌడ్, బ్రహ్మకుమారీలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

పెగడపల్లి, నవంబర్ 26: మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్ర భవనం, పెగడపల్లి-ఏడుమోటలపల్లి రోడ్డు, నామాపూర్‌లో జీపీ భవన నిర్మాణ పనులకు మంగళవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, సుద్దపల్లిలో విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ రహమాన్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, సీడీపీవో వీరలక్ష్మి, విద్యుత్ ఏడీ వరుణ్‌కుమార్, డీఈ అశ్విన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహేశ్వరి, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కథలాపూర్, నవంబర్ 26: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కథలాపూర్‌లో మోడల్ స్కూల్ రోడ్డు, దులూర్ గ్రామంలో వంతెన నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్, ఎంపీడీవో శంకర్, ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణ, అనిత, నాయకులు కాయితి నాగరాజు, చెదలు సత్యనారాయణ, తొట్ల అంజయ్య, భైర దేవ్‌యాదవ్, ఎండీ హఫీజ్, ఎండీ అజీమ్, భైర మల్లేశం, పులి హరిప్రసాద్, శేఖర్, గంగప్రసాద్, భూమా రెడ్డి, నందం తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవం

జగిత్యాల/మెట్‌పల్లి/జగిత్యాల టౌన్/రూరల్/సారంగాపూర్/కొడిమ్యాల/మేడిపల్లి/ కథలాపూర్/కోరుట్ల/మెట్‌పల్లి రూరల్/రాయికల్, నవంబర్ 26: జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాగా, జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, కోశాధికారి ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, అశోక్ రావు, సింగం గంగాధర్, గంగాధర్, కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు. స్థానిక జ్యోతి హైస్కూల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, మౌనికరావు, అజిత, రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జగిత్యాల మండలం తిప్పన్నపేటలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి అంబేద్కర్ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చింతకుంట గంగాధర్, అంబేద్కర్ సంఘం నాయకులు నీరటి వెంకటేశ్, పోతుల లక్ష్మి, నర్సయ్య, జక్కుల దేవయ్య, చింతకుంట తిరుపతి, నారాయణ, మ్యాదరి రమేశ్, ఎర్రండి గంగాధర్, పోతుల నరేశ్, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఈజీఎస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కొంకవేణు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. తిరుపతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి అధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, గడ్డం జీవన్‌రెడ్డి, నాయకులు కొత్తూరు స్వామి, మహేశ్, రొడ్డ శరత్, నారాయణగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ హఫీజ్, నాయకులు దొప్పల జలేందర్, బత్తుల నరేశ్, ముదాం రవి, కల్లెడ శంకర్, బ్యాగరి నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ షాకీర్‌సిద్ధిఖీ, ఆకుల ప్రవీణ్, భరత్, రాజు, కిరణ్, రంజిత్, నరేశ్, రాము, మక్బుల్, అలీం, బాజిబాయ్ తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, వేంపేట, ఆత్మనగర్, తదితర గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు నారాయణ, అశోక్‌గౌడ్, నిజామొద్దీన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు గోరుమంతుల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలో ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సీఐ సురేశ్‌బాబు, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు నర్సయ్య, రాజరెడ్డి, లక్ష్మీనారాయణ, శోభన్, రాజేశ్, లచ్చయ్య, కృష్ణప్రసాద్, సురేశ్, రాజశేఖర్, మహేశ్, రాజమౌళి, నగేశ్, కండ్లె సురేశ్ పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ముత్యంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ ప్రసాద్, జయలక్ష్మి, జమున, లత, కృష్ణమోహన్, కృష్ణమాచారి, కృష్ణరాజన్, భాను పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

జగిత్యాల/జగిత్యాల రూరల్/రాయికల్, నవంబర్ 26: జగిత్యాల నియోజకవర్గంలోని పంచాయతీ రోడ్ల నిర్మాణానికి వంద కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ తెలిపారు. అంతర్గాంలోని వడ్డెరకాలనీలో అంగన్‌వాడీ భవనంతో పాటు జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, గంగాధర్, స్వప్న, రాజేశ్వర్ రెడ్డి, గంగారెడ్డి, బిక్షపతి, ముకుందం, గడ్డం నారాయణ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్, జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్, ఎంపీడీవో రమాదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, డీఈ మిలింద్, ఏఈ రాజమల్లయ్య, సీడీపీవో మమత, ఏపీఎం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పూలమాల వేశారు. అనంతరం అల్లీపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాజలింగం, శ్రీనివాస్, రవీందర్ రావు, రాజరెడ్డి, ముఖీద్, వెంకటేశ్, సంజీవ్ రావు పాల్గొన్నారు. అలాగే, అంబారీపేట అటవీ ప్రాంతంలో నగర్ వన్ యోజనలో భాగంగా రూ. 2 కోట్లతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరిశీలించారు. ఐఎంఏ అధ్యక్షుడు హేమంత్, కోశాధికారి డాసుధీర్, రాధిక సంజయ్, మాజీ సర్పంచ్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, నవంబర్ 26: బీర్‌పూర్ మండలం ఇందిరానగర్‌లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. అలాగే, సారంగాపూర్ మండలం రంగపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు, సారంగాపూర్‌లో సీసీ రోడ్డు, గ్రామానికి చెందిన ఉరుమడ్ల రాజేందర్‌కు మంజూరైన పౌల్ట్రీఫాం నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలం బాట

సారంగాపూర్, నవంబర్ 26: రైతులు, పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ ప్రవీణ్ సూచించారు. మండలంలోని కోనాపూర్, సారంగాపూర్ గ్రామాల్లో మంగళవారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ ప్రవీణ్ మాట్లాడుతూ, విద్యుత్ సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం ఇస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక యువతి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, నవంబర్ 26: మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన పుప్పాల రమ్య(19) పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రమ్యకు కుటుంబసభ్యులు రెండు నెలలుగా పెళ్లి సంబంధాలు చూస్తున్నాడు. కాగా, తనకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని రమ్య చెప్పినా వినకుండా సంబంధాలు చూస్తున్నారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన రమ్య మంగళవారం ఇంటి వెనుకల రేకుల షెడ్డులో వాసం కర్రకు చున్నితో ఉరేసుకున్నది. కుటుంబ సభ్యులు గమనించి మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించగా, వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. రమ్య తండ్రి చిన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

ప్రతిభావంతురాలికి ఎమ్మెల్యే ప్రోత్సాహం

మెట్‌పల్లి, నవంబర్ 26: ఎంబీబీఎస్ విద్యార్థినికి రూ. 30 వేల విలువైన పుస్తకాలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేసి ఔదార్యం చాటుకున్నారు. పట్టణానికి చెందిన ప్రైవేట్ డ్రైవర్ తుమ్మ రాజేశం కూతురు అక్షిత జగిత్యాల మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. మంగళవారం మెట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. అక్షతను ఎమ్మెల్యే అభినందించి, తన సొంత డబ్బులతో ఎంబీబీఎస్ కోర్సుకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు.

నా భర్త ఆచూకీ తెలుపండి

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 26: ఖతార్‌లో ఉద్యోగం పోగొట్టుకుని ఇంటికి వద్దామంటే డబ్బులు లేకపోవడంతో రూ. 5 లక్షలు పంపించాం, నగదు ముట్టిన తర్వాత మనిషి జాడలేదని, తన భర్త ఆచూకీ తెలుపండి మేడం... అంటూ ఓ మహిళ హైదరాబాద్‌లో ప్రవాసీ ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లపెల్లి మండలం దట్నూర్ గ్రామానికి చెందిన రాసూరి రాజేందర్ ఉపాధి కోసం ఖతార్‌కు వెళ్లాడు. అక్కడ ఉద్యోగం పోయిందని, స్వదేశానికి రావడానికి రావడానికి రూ. 5 లక్షలు ఖర్చవుతుదని రాజేందర్ తన భార్య సునీత, తల్లికి తెలిపాడు. కుటుంబ సభ్యులు అప్పు చేసి ఖతార్‌లో ఉన్న రాజేందర్‌కు ఆరు నెలల క్రితం రూ. 5లక్షలు పంపించారు. డబ్బులు ముట్టిన నాటి నుంచి రాజేందర్ ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తున్నదని, అప్పటి నుంచి అతని జాడ తెలియడం లే దని, తన భర్తను వెతికి అప్పగించాలని సునీత ప్రజావాణి నోడల్ అధికారి దివ్యాదేవరాజన్‌కు విజ్ఞప్తి చేశారు. కేసు నమోదు చేయించి పోలీసుల ద్వారా దర్యాప్తు చేయించాలని జగిత్యాల జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారి డా. నరేశ్‌ను ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యాదేవరాజన్ ఆదేశించారు.

అగ్ని ప్రమాదంలో సామగ్రి దగ్ధం

కథలాపూర్, నవంబర్ 26: తాండ్రియాల గ్రామానికి చెందిన షేక్ జమీల్ ఇంట్లో సోమవారం రాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంట్లోని సామగ్రి, నిత్యావసర వస్తువులు కాలిపోగా, రూ. 1.50 లక్షల నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

బీమా చెక్కు అందజేత

పెగడపల్లి, నవంబర్ 26: నామాపూర్ గ్రామానికి చెందిన దండవేని గంగరాజం ఇటీవల మృతి చెందాడు. పీఎంజేజేబీవై ద్వారా బీమా సొమ్ము రూ.2 లక్షలు మంజూరైంది. కాగా, గంగరాజం భార్య లక్ష్మికి మంగళవారం కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ మహిపాల్‌రెడ్డి బీమా చెక్కు అందజేశారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

రాయికల్, నవంబరు 26: గురుకులాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధికారులకు సూచించారు. అల్లీపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. పాఠశాలలో వంటశాలను పరిశీలించారు. వండిన అన్నం పరిశీలించగా ఏమాత్రం ఉడకలేదని, పెసరి పప్పు, సాంబారు పూర్తిగా నీళ్లలా ఉండడం, పెరుగు 30 లీటర్లకు బదులు 10 లీటర్లు కూడా లేకపోవడం, వారానికి 5 గుడ్లు ఇవ్వాల్సి ఉండగా కనీసం రెండు కూడా ఇవ్వకపోవడాన్ని గుర్తించారు. విద్యార్థులకు మాంసం సరిగ్గా పెట్టకపోవడాన్ని గుర్తించిన ఆయన సిబ్బంది, కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ సత్యప్రసాద్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 26: ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలమైందని బీజేపీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని, సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు శ్రీధర్, రాజేందర్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, శంకర్‌గౌడ్, ఇల్లెందుల శ్రీనివాస్, కొట్టాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణపై అవగాహన

జగిత్యాల రూరల్, నవంబర్ 26: పొరండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల సంరక్షణ, తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు అటుకుల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు రామ్ మనోహర్, ఉపాధ్యాయులు, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ నీలం అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనకు ఉపాధ్యాయుడి ఎంపిక

కోరుట్ల, నవంబర్ 26: పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చౌడారపు రాంప్రసాద్ బ్రిటిష్ కౌన్సిల్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వరంగల్) సంయుక్తంగా ఉన్నత పాఠశాలల్లో గణిత బోధనలో 'ద్విభాషా దృశ్య ఉపకరణాల ప్రభావం' అంశంపై నిర్వహించే పరిశోధనకు ఎంపికయ్యారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు సులువుగా అర్థం కావడానికి గణితం, భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాలను ద్విభాషా పుస్తకాలుగా ప్రచురణ చేసేందుకు కృషి చేస్తున్నది. కాగా, పరిశోధనకు ఎంపికైన రాంప్రసాద్‌ను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా చేపట్టాలి

జగిత్యాల టౌన్, నవంబర్ 26: ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. న్యూఢిల్లీ నుంచి మంగళవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 8012 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్లు బీఎస్ లత, గౌతమ్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతురావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడిపల్లి, నవంబర్ 26: మేడిపల్లి మండలం పోరుమల్ల నుంచి అయోద్య వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొండాపూర్‌లోని సీతారామాలయ ఆవరణలో సీసీ నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్‌కుమార్, నాయకులు రమేశ్‌రెడ్డి, నాగరాజు, రవీందర్, తిరుపతిరెడ్డి, తదితరులున్నారు.

న్యాయవాదుల నిరసన

మెట్‌పల్లి, నవంబర్ 26: న్యాయవాదులపై దాడులను సహించేది లేదని మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అన్నారు. నిజామాబాద్‌లో న్యాయవాది ఖాసీంపై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. అనంతరం న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎల్ముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

జగిత్యాల టౌన్, నవంబర్ 26: మధ్యాహ్న భోజన నిర్వహణపై ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదని జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డీఈవో జగన్మోహన్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణను పర్యవేక్షించిన అధికారులు ఇన్‌చార్జి ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం, ప్రధానోపాధ్యాయులకు మెమో జారీ చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బోయినపల్లి ఆనందరావు, గంగనర్సయ్య, శంకర్, దేవయ్య, రామచంద్రం, సురేశ్, ఎన్నం రాంరెడ్డి, నరేందర్‌రావు, నరేశం, అమర్నాథ్‌రెడ్డి, ప్రసాద్‌రావు, హరికిరణ్, ఒడ్నాల రాజశేఖర్, గోవర్ధన్, నరేందర్, లక్ష్మీనర్సయ్య, రమేశ్, నరేందర్, రఘుపతియాదవ్, విజయానంద్‌రావు, శేషాచలపతి, రాజమౌళి, నీరజ పాల్గొన్నారు.

కార్యవర్గం

కొడిమ్యాల, నవంబర్ 26: మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా బండారి నరేశ్, ప్రధాన కార్యదర్శిగా దుబ్బాక రమేశ్, అధికార ప్రతినిధిగా బెక్కం శ్రీను, ఉపాధ్యక్షుడిగా ఈదురి మహేశ్, సంయుక్త కార్యదర్శిగా కొత్తూరి మహేశ్, కార్యదర్శిగా మ్యాక రఘుపతి, ప్రచార కార్యదర్శిగా వంశీ, పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు

మెట్‌పల్లి, నవంబర్ 26: పట్టణంలో మంగళవారం ప్రత్యేక